# మేడారం జాతరను ప్రపంచ పటంలో
# నిలబెట్టే దిశగా అడుగులు

- నేడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- మొదటిసారి క్షేత్రస్థాయిలో జాతర ఏర్పాట్లపై సమీక్షకు సిద్ధమైన సీఎం
- ఆదివాసీ సంప్రదాయాలకు భంగం కలగకుండా అభివృద్ధి పనుల అమలు
- భక్తుల రద్దీకి తగినట్టుగా వసతి కల్పించాలి
- సీఎం పర్యటన విజయవంతం చేయాలని మంత్రి సీతక్క పిలుపు

6 లో




DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, సెప్టెంబర్ 23, 2025








# కాప్రా సర్కిల్‌లో
# అక్రమాలు

- ప్రజావాణిలో ఫిర్యాదులు
- 4,6 వార్డుల్లో అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలంటూ ఫిర్యాదు
- అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి



ఫిర్యాదు పత్రం

To,
గౌరవనీయులైన ప్రజావాణి అధికారి గారికి,
విషయము: కాప్రా సర్కిల్ లో వార్డ్ నెంబర్ 4 మరియు 6 లో జరుగుతున్న అనధికార అక్రమ కట్టడాలపై DD9 వార్త ప్రచురించిన కథనాల పై స్పందన, అక్రమ కట్టడాలను సీజ్ చేయుట గూర్చి ఫిర్యాదు.

గౌరవనీయులారా,
కాప్రా సర్కిల్ లో వార్డ్ నెంబర్ 4 మరియు 6 లో

1. [illegible] 5 అంతస్తుల అక్రమ నిర్మాణం.
2. [illegible] VNR [illegible] అక్రమ నిర్మాణం.
3. Hb కాలనీ వార్డ్ కార్యాలయం ముందు [illegible] అక్రమ నిర్మాణం.
4. [illegible] అక్రమ నిర్మాణం.

పైన పేర్కొన్న అక్రమ నిర్మాణాలపై DD9 వార్త పలు కథనాలు 1. సెప్టెంబర్ 13 న "కార్పొరేటర్లా.. కలెక్షన్ కింగ్గా" 2. సెప్టెంబర్ 15 న "ఇక్కడ ఎవడు నామీద వార్త రాయుడు" 3. సెప్టెంబర్ 16 న "సీజ్ ఆల్రెడీ నోటీస్ వారం లోగ యాక్షన్" 4. సెప్టెంబర్ 18 న "జోనల్ కమిషనర్ నీ జో కొట్టేశారా" ప్రచురించి [illegible]

Note:
Copy To
1. Zonal commissioner of L.B Nagar గారికి
2. Commissioner గారికి
ధన్యవాదములు,
DD9 వార్త,
8374272709

నిబంధన విరుద్ధంగా కాప్రాసర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలను సీజ్ చేయాలంటూ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కాప్రా పరిధిలో ని 4,6 వార్డుల్లో అక్కడ కార్పొరేటర్ల అండదండలతో నిబంధనలను విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులో కోరారు.. ఆయా వార్డుల జరుగుతున్న అక్రమ నిర్మాణాల తంతు వెనక లక్షల్లో ముడుపులు చేతులు మారాయని ఆరోపణలు ఉన్నాయి అవినీతి అధికారులు కార్పొరేటర్లు కుమ్మక్కై ఈ అడ్డగోలు దందాలకు పరోక్షంగా సహకరిస్తూ వస్తున్నారని ఆరోపణలు తీవ్రంగానే ఉన్నాయి జి ప్లస్ వన్ పర్మిషన్లతో ఐదు అంతకుమించి అంతస్తులను నిర్మిస్తూ కనీసం నిబంధన పాటించకుండా ప్రభుత్వానికి గండి కొడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకునే వారే కరువయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆయా అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడమే కాకుండా సీజ్ చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో అటు కార్పొరేటర్ లలో ఇటు నిర్మాణదారులలో కలవరం మొదలయ్యింది.

డి డి 9 వార్త హైదరాబాద్

వివరాలు 2 లో




## గిరిజన గ్రామాల అభివృద్ధికి ఆది కర్మయోగి అభియాన్

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్
- ఆది కర్మయోగి అభియాన్‌తో గిరిజన గ్రామాల సమస్యలకు పరిష్కారం అవుతాయి
- మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ జోనల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ సింగ్

4 లో



## ఐకేపీలో కిలాడి లేడీ ఘరానా మోసం



- రూ.60 లక్షలతో ఉడాయించెందుకు సిద్ధమైన బుక్ కీపర్
- కన్నీరు మున్నీరవుతున్న డ్వాక్రా మహిళలు
- డబ్బులు రాక రుణాలు ఆగిపోవడంతో బుక్కీపర్ పై విరుచుకుపడిన బాధితులు

6 లో

డ్వాక్రా సంఘాల మహిళల కష్టార్జితాన్ని కాపాడి వెలుగులు నింపాల్సిన బుక్ కీపర్ ఒకరు, వారికే చీకట్లు అలుముకునేలా ఘరానా మోసం చేసి కన్నీరు మున్నీరయ్యే పరిస్థితి తీసుకొచ్చారు. సారపాక లోని డ్వాక్రా సంఘ మహిళలను లక్ష్యంగా చేసుకున్న ఆ కిలాడి లేడీ దాదాపు రూ. 60 లక్షలు స్వాహా చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

బూర్గంపాడు , (డిడి9 వార్త)

## సే నో టు డ్రగ్స్

- సందేశంతో ప్రారంభమైన వెంకటాపురం ప్రీమియర్ లీగ్ – 2025

5 లో

## భూ వివాదంతో గ్రామంలో విషాదం

- భూమి కోసం సొంత అన్నను చంపిన తమ్ముడు
- హత్యతో ఉలిక్కి పడ్డ చిరుతపల్లి గ్రామం
- మంటగలిపిన మానవత్వం

4 లో




# కాప్రా సర్కిల్‌లో అక్రమాలు

## ప్రజావాణిలో ఫిర్యాదులు




### 4,6 వార్డుల్లో అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలంటూ ఫిర్యాదు

### అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి

**నిబంధన విరుద్ధంగా కాప్రాసర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలను సీజ్ చేయాలంటూ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కాప్రా పరిధిలో ని 4,6 వార్డుల్లో అక్కడ కార్పొరేటర్ల అండదండలతో నిబంధనలను విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులో కోరారు.. ఆయా వార్డులు జరుగుతున్న అక్రమ నిర్మాణాల తంతు వెనక లక్షల్లో ముడుపులు చేతులు మారాయని ఆరోపణలు ఉన్నాయి అవినీతి అధికారులు కార్పొరేటర్లు కుమ్మక్కై ఈ అడ్డగోలు దందాలకు పరోక్షంగా సహకరిస్తూ వస్తున్నారని ఆరోపణలు తీవ్రంగానే ఉన్నాయి జి ప్లస్ వన్ పర్మిషన్లతో ఐదు అంతకుమించి అంతస్తులను నిర్మిస్తూ కనీసం నిబంధన పాటించకుండా ప్రభుత్వానికి గండి కొడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకునే వారే కరువయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆయా అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడమే కాకుండా సీజ్ చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో అటు కార్పొరేటర్ లలో ఇటు నిర్మాణదారులలో కలవరం మొదలయ్యింది.**

**డి డి 9 వార్త హైదరాబాద్:** కాప్రా సర్కిల్ లో 4,6 వార్డ్ లలో వైభవ్ టిఫిన్స్ అనుకుని వెనకనే మేర్జ్ చేసి నిర్మిస్తున్న ఐదు అంతస్తుల అక్రమ నిర్మాణం,నోమా టాకీస్ పక్కన వి ఎన్ ఆర్ ఎదురుగా జరుగుతున్న 5 అంతస్తులకు అక్రమ నిర్మాణం,హెచ్బి కాలనీ వార్డ్ కార్యాలయం ఎదురుగా వైన్స్ పక్కన అక్రమ నిర్మాణం,రత్నదీప్ పక్కన మల్లాపూర్ శివ హోటల్ ముందు సాయి తిరుమల మెడికల్ వెనకాల జరుగుతున్న అక్రమ నిర్మాణాలలో కార్పొరేటర్ లకి భారీ స్థాయిలో ముడుపులో ముట్టాయని తెలుస్తోంది,అందులో అధికారులు కి సైతం వాటా లు ఉన్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే డిడి9 వార్త వరుస కథనాలను ప్రచురించి అక్రమ అనధికార నిర్మాణాలను వెలుగులోకి తేచ్చింది ఈ క్రమంలో కాప్రా ఏసీపీ కృష్ణమోహన్ ను డిడి9 వార్త వివరణ కోరగా సీజ్ చేస్తామని అన్నారు,చెప్పి ఎసిపి సెలవు పై వెళ్లి ఆ పని మరొకరికి అప్పగించడం తో కాలయాపన చేసారు,ప్రభుత్వ అధికారులుగా భాధ్యతగా వ్యవహరించి జరుగుతున్న అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన ఆ అధికారులే వసూళ్లకు పాల్పడుతున్న కార్పొరేటర్ లకి కొమ్ముకాసి అనధికార నిర్మాణాలను దగ్గర ఉండి జరపిస్తున్నారనే ఆరోపణలకు మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోకపోడం కారణంగా బలం చేకూరుతుంది,ఈ క్రమంలో ఫోటోస్ మరియు అడ్రస్ తో అక్రమ నిర్మాణాలను ప్రచురించిన...వాటి పై చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడలేదు.అంతేకాదు నామమాత్రంగా నోటీస్ లు జారీ చేస్తారే తప్ప వాటి మీద ఒక్కటే అంటే ఒక్క దాని మీద కూడా యాక్షన్ తీసుకున్న దాఖలాలు,ఇప్పటి వరకు సీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ లు లేవు ఈ క్రమంలోనే కాప్రా మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న కొందరు అధికారుల పై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.అధికారుల నుండి స్పందన లేకపోవడం తో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో పిర్యాదు చెయ్యడం జరిగింది.




## ఫిర్యాదు పత్రం

To,
గౌరవనీయులైన ప్రజావాణి అధికారి గారికి,

విషయం: కాప్రా సర్కిల్ లో వార్డ్ నెంబర్ 4 మరియు 6 లో జరుగుతున్న అనధికార అక్రమ కట్టడాలపై DD9 వార్త ప్రచురించిన కథనాల పై స్పందన, అక్రమ కట్టడాలను సీజ్ చేయుట గూర్చి ఫిర్యాదు .

గౌరవనీయులారా,

కాప్రా సర్కిల్ లో వార్డ్ నెంబర్ 4 మరియు 6 లో

1. వైభవ్ టిఫిన్స్ అనుకొని వెనకని మెర్జ్ చేసి నిర్మిస్తున్న 5 అంతస్తుల అక్రమ నిర్మాణం.
2. నోమ టాకీస్ పక్కన VNR గార్డెన్స్ ఎదురుగా జరుగుతున్న అక్రమ నిర్మాణం.
3. Hb కాలనీ వార్డ్ కార్యాలయం ముందు వైన్స్ షాప్ పక్కన జరుగుతున్న అక్రమ నిర్మాణం.
4. రత్నదీప్ పక్కన మల్లాపూర్ శివ హోటల్ ముందు సాయి తిరుమల మెడికల్ వెనకాల జరుగుతున్న అక్రమ నిర్మాణం.

పైన పేరకున్న అక్రమ నిర్మాలపై DD9 వార్త వరస కథనాలు 1. సెప్టెంబర్ 13 న "కార్పొరేటర్లా.. కలెక్షన్ కింగ్స్" 2. సెప్టెంబర్ 15 న "ఇక్కడ ఎవడు నామీద వార్త రాయడు" 3. సెప్టెంబర్ 16 న "సీజ్ ఆల్రెడీ నోటిస్ వారం లోగ యాక్షన్" 4. సెప్టెంబర్ 18 న "జోనల్ కమిషనర్ ని జో కొట్టేసారా" ప్రచురింప పడినవి పైన పెరకున్నాటు వంటి అక్రమ నిర్మాలపై స్పందించి వెంటనే సీజ్ చేసి, వత్తాసు పలికిన సంబంధిత అధికారుల పై తగిన చర్యలు తీసుకోవాలని మనవి.

Note:

Copy To
1. Zonal commissioner of L.B Nagar గారికి
2. Commissioner గారికి

ధన్యవాదములు,
DD9 వార్త,
8374272709

# బడాబాబుల కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం

- **గాజులరామారంలో ఆక్రమణల కూల్చివేత**
- **317 ఎకరాల భూమికి కబ్జాల నుంచి విముక్తి**
- **రూ. 15 వేల కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా**

**హైదరాబాద్, సెప్టెంబరు 2, (డి డి 9 వార్త)**

బడా బాబుల కబ్జాలపై హైడ్రా ఆదివారం ఉక్కుపాదం మోపింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారంలో పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూమిని కాపాడింది. సర్వే నంబరు 307తో పాటు పలు సర్వే నంబర్లలో ఉన్న 317 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది. ప్రభుత్వ భూమిలో వెలిసిన వెంచర్లను, లే ఔట్లను తొలగించింది. స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో తిష్ట వేసిన కబ్జాదారుల భరతం పట్టింది. ఇదే సర్వే నంబరు చుట్టూ కబ్జాలు జరగగా.. ప్రగతినగర్ వైపు ఏకంగా లేఔట్‌లు, వెంచర్లు వేశారు. ఇందులో రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ యజమానులు, కొంతమంది అధికారులు ఉన్నారు. 12 ఎకరాలలో వెలిసిన వెంచర్‌తో పాటు.. 20 ఎకరాల మేర ఉన్న లే ఔట్‌ను తొలగించింది. అందులో తాత్కాలికంగా బడాబాబులు వేసిన షెడ్డులను, ప్రహరీలను కూల్చివేసింది. ప్రభుత్వ భూమిలో రహదారుల నిర్మాణం, కరెంటు కనెక్షన్లు ఇలా దర్జాగా సాగిపోయిన బడాబాబుల దందాకు హైడ్రా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఆక్రమణలను తొలగించిన తర్వాత చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తోంది.

**పేదల పేరిట కబ్జాలు మరోవైపు..**

ప్రగతినగర్‌వైపు బడాబాబులు ఏకంగా వెంచర్లు, లే ఔట్లు వేస్తే.. గాజుల రామారం సర్వే నంబర్లు 329/1, 342 లో ఉన్న ప్రభుత్వ భూమిని 60 గజాలు, 120 గజాల ప్లాట్లచొప్పున పేదలే లక్ష్యంగా పెట్టుకుని అమ్మేసుకున్న రౌడీ షీటర్లు, స్థానిక చోటమోటా నాయకులు, గుండాగిరి, దాదాగిరితో బతుకుతున్న మరికొందరికి కూడా హైడ్రా చెక్ పెట్టింది. జగద్గిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ ఉన్న షేక్ అబిద్ ఏకంగా లక్ష్మి మురళి హుస్సేన్ పేరుమీద ప్లాట్ల విక్రయాలు జరిపారు. బోడాసు శ్రీనివాస్( డాన్ సీను), ఏసుబాబు, సయ్యద్ గౌస్ బాబు, మనీష్, దేవా ఇలా ఎవరికి వారు ఆక్రమించేసి ప్లాట్లుగా అమ్మేసుకున్న వారికి హైడ్రా ఆదివారం చెక్ పెట్టింది. స్థానిక రెవెన్యూ అధికారులు కూడా వీరికి సహకరించినట్టు సమాచారం. దీనిపై పూర్తి స్థాయిలో హైడ్రా విచారణ చేపట్టింది. 60, 120 గజాల చొప్పున ప్రహరీ నిర్మించి.. అందులో ఒక గదిని కట్టి.. కిరాయి లేకుండా ఒక కుటుంబానికి అద్దెకు ఇవ్వడం.. కొనుగోలుదారుడు దొరికిన తర్వాత ఆ ప్లాట్‌ను అమ్మేయడం.. తర్వాత మరో ప్లాట్ ఇలా సాగిపోయిన కబ్జాలకు హైడ్రా చెక్‌పెట్టి... ఆక్రమణల దందాకు బ్రేకులు వేసింది.




***పేదల ఇళ్ల జోలికి వెళ్ల లేదు..**

ఇప్పటికే నివాసం ఉంటున్న వారి ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లలేదని మరోసారి స్పష్టంచేసింది. రౌడీల ఆధీనంలో ఉండి అమ్మకానికి సిద్ధంగా ప్రహరీలు నిర్మించి ఉన్న వాటిని మాత్రమే హైడ్రా తొలగించింది. అక్కడ నివాసం ఉంటున్న పేదల ఇంటింటికీ వెళ్లిన హైడ్రా అధికారులు పదేపదే ఈ విషయాన్ని స్పష్టం చేశారు. మొదట్లో అక్కడ నివాసం ఉంటున్నవారు ఆందోళన చెందినా.. వారికి స్పష్టమైన హామీ లభించడంతో ఊరట చెందారు. హైడ్రా, జీహెచ్ ఎంసీ, రెవెన్యూ, పోలీసు అధికారులు పలుమార్లు ఈ విషయాన్ని స్పష్టం చేయడంతో పాటు.. అక్కడ కూల్చివేతలను గమనించిన స్థానికులు ఆందోళన చెందలేదు. ఎవరైతే అక్కడ బోర్డులు పెట్టి ప్లాట్ల విక్రయాలకు పాల్పడుతున్నారో వారే ఆందోళనకు దిగారు. నవాసితులుగా చూపించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ ఎత్తుగడలన్నిటినీ చిత్తు చేస్తూ ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసే పనిని వేగవంతం చేసింది.

**పూర్తి స్థాయిలో పరిశీలించాకే చర్యలు..**

గాజుల రామారంలోని సర్వేనంబరు 307 తో పాటు.. ఆ పక్కనే ఉన్న సర్వే నంబర్లలో 444 ఎకరాలకు పైగా ప్రభుత్వభూమి ఉంది. ఇందులో సర్వే నంబరు 307లోనే 317 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు అప్పటి ప్రభుత్వం ఈ భూమిని అప్పగించింది. ఆ తర్వాత రాష్ట్రం విడిపోవడం.. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు చెందిన ఆస్తుల పంపకాల్లో జరిగిన జాప్యాన్ని ఆసరాగా తీసుకుని ఎవరికి వారు ఆక్రమణలకు పాల్పడ్డారు. ఈ విషయమై హైడ్రాకు స్థానికుల నుంచి పెద్ద మొత్తంలో ప్రజావాణిలో ఫిర్యాదులందాయి. ఆ ఫిర్యాదుల మేరకు సర్వే నంబర్ల వారీ.. విచారణను హైడ్రా చేపట్టింది. రెవెన్యూ అధికారులు, జీహెచ్ ఎంసీ, ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులతో 5 6 సార్లు సమావేశం ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో విచారణ జరిపింది. 6 నెలలుకు పైగా పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకుంది.



# ఎంగిల పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన

- **కార్పొరేటర్ శాంతి సైజెన్ శేఖర్**

**నాచారం, సెప్టెంబర్ 21,(డిడి9 వార్త):**

డివిజన్ ప్రజలకు ఆదివారం కాప్రా 6వ వార్డు సభ్యుడు, నాచారం కార్పొరేటర్ శాంతి సైజెన్ శేఖర్ ఎంగిల పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు గారు.

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయ పండుగ అయిన బతుకమ్మ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఈ పండుగ సోదరభావం, ఐక్యతకు నిదర్శనమని అన్నారు.

నాచారం ప్రాంతంలో బతుకమ్మ ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయబడినట్లు శాంతి సైజెన్ శేఖర్ గారు తెలిపారు. ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందంగా, ఐకమత్యంతో ఈ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# గిరిజన దర్బార్‌లో 150 పైగా అర్జీలు

- **అర్హులైన గిరిజనులకు సంక్షేమ పథకాలు అందేలా చొరవ: ఐటిడిఏ పి.ఓ.**

**భద్రాచలం, సెప్టెంబర్ 22 (డీడీ 9 వార్త)**

భద్రాచలంలో సోమవారం ఐటిడిఏ ఆధ్వర్యంలో జరిగిన గిరిజన దర్బార్‌లో 150కు పైగా అర్జీలు స్వీకరించబడ్డాయి. అర్జీలు సమర్పించిన ప్రతి అర్హ గిరిజనుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు.గిరిజనులు సమర్పించిన అర్జీల్లో పోడు భూముల సమస్యలు, స్వయం ఉపాధి కోసం రుణాలు, కిరాణా-ఫ్యాన్సీ షాపులు, విద్యుత్ సదుపాయాలు, రైతుబంధు రుణాలు, విద్యార్థుల ఉన్నత విద్య సహాయం, ఒంటరి-వితంతు మహిళల ప్రోత్సాహకాలు, పాఠశాలల్లో మౌలిక వసతులు, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స సహకారం వంటి అంశాలు ముఖ్యంగా ఉన్నాయి.అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసి విడతలవారీగా అర్హులందరికీ పథకాలు అందేలా చూస్తామని బి. రాహుల్ స్పష్టం చేశారు.ఈ



కార్యక్రమంలో డేవిడ్ రాజ్, మణెమ్మ, అరుణ కుమారి, సత్యానందం, సున్నం రాంబాబు, యస్ఓ భాస్కర్, ఉదయ్ కుమార్, రాజారావు, లక్ష్మీనారాయణ, ఆదినారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# 124వ డివిజన్ సీనియర్ నాయకుడు అనిల్ రెడ్డి తండ్రి మరణం పట్ల సంతాపం

**సెరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (DD9 వార్త):**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకుడు అనిల్ రెడ్డి తండ్రి డి.పిచ్చిరెడ్డి (64) అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సెరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు నల్లా సంజీవ్ రెడ్డి అనిల్ రెడ్డిని వారి నివాసంలో కలిసి పరామర్శించారు.

పిచ్చిరెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు నాయకులు తెలిపారు.








# ఘన సన్మానం

- **సభలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, సెప్టెంబర్ 22 (డిడి 9 వార్త):**

భద్రాచలంలోని కమ్మ సత్రంలో ఆదర్శ రైతు శ్రీ పోటు రంగారావుకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన వేడుకలో ప్రధాన అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. సభలో మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు, రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి వ్యవసాయం సాగిస్తూ ఐటీసీ కంపెనీలో కాంట్రాక్టర్‌గా పనిచేసిన పోటు రంగారావు ఎన్నో కృషులు చేశారని గుర్తుచేశారు. ఐటీసీ కాంట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి కార్మికులకు సేవలందించిన రోజులను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఆయన్ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువ నాయకులు తదితరులు భారీగా హాజరై సన్మానం విజయవంతం చేశారు.



# గిరిజనులకు సంక్షేమ పథకాలు నేరుగా చేరేలా ప్రత్యేక చర్యలు

- **ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్**

**భద్రాచలం , సెప్టెంబర్ 22 (డిడి 9 వార్త )**

మారుమూల గిరిజన గ్రామాలలో నివసిస్తున్న అర్హులైన ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా చేరేందుకు 'ఆది కర్మయోగి అభియాన్' పథకం అమలుపై అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన ఛాంబర్లో ఢిల్లీ నుండి వచ్చిన మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ జోనల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ సింగ్‌తో సమావేశమైన అనంతరం ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా పథకం అమలుపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న జోనల్ మేనేజర్‌కు పిఓ వివరించారు.జిల్లా కలెక్టర్ సూచనల మేరకు డి.ఎం.టి.లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని, గ్రామాలలో చేపట్టవలసిన కార్యక్రమాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ప్రతి గ్రామానికి నోడల్ ఆఫీసర్‌ను నియమించి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రచారం చేయించడం జరుగుతోందని పేర్కొన్నారు. గ్రామాల వారీగా షెడ్యూల్ ప్రకటించి, రచ్చబండలు, గ్రామ సభలు నిర్వహించి ప్రజలందరినీ చర్చల్లో భాగస్వామ్యులను చేయడం వలన అర్హులందరికి పథకాల ప్రయోజనాలు, గుర్తింపు కార్డులు అందేలా చర్యలు చేపట్టామని రాహుల్ వివరించారు.ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, "ఆదివాసి గిరిజన గ్రామాలకు కేంద్రం ప్రవేశపెట్టే పథకాల ప్రయోజనాలు, గుర్తింపు కార్డులు అందించడం ద్వారా వారి జీవనోపాధికి తోడ్పడటమే ఆది కర్మయోగి అభియాన్ లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమం అమలు తీరుతెన్నులను పరిశీలించడానికే తాను వచ్చానని ఆయన అన్నారు.కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న బోలె షావాలి

**భద్రాచలం, సెప్టెంబర్ 22 (డిడి 9 వార్త):**

ప్రసిద్ధ సినీ సంగీత దర్శకుడు, బిగ్ బాస్ ఫేమ్ శ్రీ బోలె షావాలి సోమవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. నిన్నటి రోజున నటరాజ్ ఈవెంట్ & ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం సంగీత లహరి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆయన, ఈ రోజు ఉదయం వారి బృందం తో కలసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు.

స్వామివారి దర్శనం అనంతరం బోలె షావాలి గారు మీడియాతో మాట్లాడుతూ, భద్రాచలంలో రామచంద్ర ప్రభువును దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో మరోసారి భద్రాచలం వచ్చేటప్పుడు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడానికి అవకాశం ఇవ్వాలని స్వామివారిని కోరుకున్నట్టు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ప్రముఖ వ్యాపారస్తులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డిపట్ల సత్యలింగం, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, కొత్త శ్రీనివాస్, సింగర్ నటరాజ్, గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# గిరిజన గ్రామాల అభివృద్ధికి ఆది కర్మయోగి అభియాన్

- **ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**
- **ఆది కర్మయోగి అభియాన్‌తో గిరిజన గ్రామాల సమస్యలకు పరిష్కారం అవుతాయి - మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ జోనల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ సింగ్**

**భద్రాచలం, సెప్టెంబర్ 22 (డిడి 9 వార్త):**

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైన గిరిజన కుటుంబాలకు చేరేలా చర్యలు తీసుకోవడం, ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే తీర్మానం చేసి ప్రతిపాదనలు తయారు చేయడం లక్ష్యంగా ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమాన్ని అధికారులు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ జోనల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ సింగ్ మరియు ఇతర అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఐటిడిఏ పరిధిలోని 19 మారుమూల మండలాల 130 గ్రామాలలో ధర్తీ ఆభాజాన్ మరియు ఆది కర్మయోగి అభియాన్ పథకాలు మంగళవారం దుమ్ముగూడెం మండలం నడికుడి సింగవరం గ్రామంలో లాంచనంగా ప్రారంభమవుతున్నాయని తెలిపారు.

గ్రామస్థాయిలో సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్లి, రచ్చబండ శైలిలో గ్రామసభలు నిర్వహించి, వాటిలో ఆమోదం పొందిన తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించి నిధులు అందిన వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రచ్చబండల సమయంలో పండుగ వాతావరణంలో పోటీలు, బతుకమ్మ ఆటలు నిర్వహించి ప్రజల్లో ఉత్సాహాన్ని పెంపొందిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమాలు అక్టోబర్ 2 వరకు కొనసాగుతాయని, రాష్ట్ర స్థాయిలో మాస్టర్ శిక్షకులు మరియు మండలాల వారీగా ప్రత్యేక బృందాలకు శిక్షణ ఇచ్చి, గిరిజన గ్రామాల్లో అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టినట్లు ప్రాజెక్టు అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆది కర్మయోగి అభియాన్ జిల్లా నోడల్ ఆఫీసర్ డేవిడ్ రాజ్, డిఎంటిలు మధువన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదం తో గ్రామంలో విషాదం

- **భూమి కోసం సొంత అన్నను చంపిన తమ్ముడు**
- **హత్యతో ఉలిక్కి పడ్డ చిరుతపల్లి గ్రామం**
- **మంటగలిపిన మానవత్వం**

**వెంకటాపురం, సెప్టెంబర్ 22 (డీడీ 9 వార్త):**

భూమి విషయంలో తలెత్తిన వివాదం చివరకు ప్రాణాలు తీసింది. వెంకటాపురం మండలం, చిరుతపల్లి గ్రామంలోని సొంత అన్నను ఇనుప గడ్డపారతో కొట్టి చంపిన తమ్ముడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

వివరాల్లోకి వెళ్తే, చిరుతపల్లి గ్రామానికి చెందిన గొంది మాధవరావు (35), గొంది సాంబశివరావు (30)లు సవతి అన్నదమ్ములు. వీరి తండ్రి లక్ష్మయ్య మరణానంతరం ఆయనకు సంక్రమించిన భూమిని ఇద్దరికీ సమానంగా పట్టా చేశారు. అయితే, తన వాటాకు వచ్చిన భూమిని అమ్ముకునేందుకు సాంబశివరావు ప్రయత్నించగా, అన్న మాధవరావు అడ్డుకున్నాడు. గత పది రోజులుగా ఈ విషయంలో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరుగుతోంది.

ఈరోజు (సెప్టెంబర్ 22, 2025) మధ్యాహ్నం సుమారు 1 గంటల సమయంలో, సాంబశివరావు అన్న ఇంటికి వెళ్లి మరోసారి గొడవకు దిగాడు. కోపంతో ఊగిపోయిన సాంబశివరావు ఇంట్లో ఉన్న ఇనుప గడ్డపారను తీసుకుని మాధవరావు తలకు ఎడమ వైపు బలంగా కొట్టాడు. ఈ దాడిలో మాధవరావు తల పగిలి మెదడు బయటకు వచ్చి తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మరణించాడు.

మృతుడి చెల్లెలు కోరం నిర్మల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భూ వివాదం కారణంగానే ఈ హత్య జరిగినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నిందితుడు సాంబశివరావు కోసం గాలిస్తున్నారు.



# దారుణ స్థితిలో మసీదు రోడ్

- **ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న అధికారులు : సిపిఎం ఆగ్రహం**

**బూర్గంపాడు-సారపాక, సెప్టెంబర్ 22 (డిడి 9 వార్త):**

సారపాక లోని మసీదు రోడ్డు దారుణ స్థితిపై సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రోడ్డు సమస్యపై పలు మార్లు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇటీవల సెప్టెంబర్ 9న జిల్లా పరిషత్ స్కూల్లో పిల్లలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరరావుకు వినతిపత్రం ఇచ్చినట్లు గుర్తుచేశారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే, గ్రామపంచాయతీ సెక్రటరీకి ఫోన్ చేసి, మసీదు రోడ్డుకు రూ. 3 కోట్లు శాంక్షన్ అయ్యాయని, వర్షాకాలం ముగిసిన వెంటనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే తాత్కాలికంగా చేయాల్సిన మరమ్మత్తులను గ్రామపంచాయతీ సెక్రటరీ సరిగా చేయకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రతరమైందని మండల కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు.

"బురద మట్టి వేసి రోడ్డు మరింత దయనీయ స్థితికి చేరింది. నడవలేని, వాహనాలు వెళ్లలేని స్థితి ఏర్పడింది. స్కూలుకి పిల్లలు వెళ్లడమే కష్టమైపోయింది. ప్రజల ప్రాణాలతో అధికారులు ఆటలాడుతున్నారు" అని విమర్శించారు. వెంటనే మసీదు రోడ్డును డాంబర్ రోడ్డుగా లేదా తంకర బోసి గట్టిగా తయారు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు SK అబిదా, గుంటక కృష్ణ, ధర్మ ఉపేందర్, నాగేష్, కౌవులూరు నాగమణి, స్థానికులు ఇస్మాయిల్, రామిరెడ్డి, రాకి తదితరులు పాల్గొన్నారు.





## దరఖాస్తులు ఆహ్వానం

**వెంకటాపురం నూగురు సెప్టెంబర్ 22 డిడి 9 వార్త**



వెంకటాపురం మండలంలోని MPUPS ఎదిర పాఠశాలలో ప్రీప్రైమరీ తరగతులు బోధించుటకు ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ఈ విషయాన్ని మండల విద్యా శాఖ అధికారి శ్రీ జి.వి.వి. సత్యనారాయణ ఒక ప్రకటనలో వెల్లడించారు.ఇన్స్ట్రక్టర్ పోస్టుకై అభ్యర్థులు కనీసం ఇంటర్మీడియట్ అర్హత, ఆయా పోస్టుకై 7వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలి. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను 23.09.2025 సాయంత్రం 5 గంటలలోపు మండల వనరుల కేంద్రం (MRC) కార్యాలయంలో సమర్పించవలసిందిగా సూచించారు.అభ్యర్థులు నిర్దేశిత గడువు లోపు దరఖాస్తులు సమర్పించాలని విద్యా శాఖ అధికారులు కోరారు.



## "సే నో టు డ్రగ్స్" సందేశంతో ప్రారంభమైన వెంకటాపురం ప్రీమియర్ లీగ్ – 2025

**వెంకటాపురం-నూగూరు, సెప్టెంబర్ 22 (డిడి 9 వార్త):**

వైభవంగా ప్రారంభమైన వెంకటాపురం ప్రీమియర్ లీగ్ - 2025 స్థానిక క్రీడాభిమానులను ఉత్సాహపరుస్తోంది. వెంకటాపురం, వాజేడు, ఏటూర్ నాగారం, మంగపేట మండల స్థాయి జట్లతో కాఫేడ్ క్రీడా మైదానంలో ఈ సీజన్-2 లీగ్ నిర్వహిస్తున్నారు.

ముఖ్య అతిథిగా హాజరైన సిఐ ముత్యం రమేష్ టోర్నమెంట్‌ను ప్రారంభించి ఆటగాళ్లను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ – "క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి. గెలుపుఓటములు సహజం, కానీ ముఖ్యమైంది క్రీడా స్ఫూర్తి. ముఖ్యంగా 'సే నో టు డ్రగ్స్' అనే సామాజిక సందేశాన్ని క్రీడల ద్వారా విస్తరించడం నిర్వాహకుల మంచి ఆలోచన" అని అన్నారు.

**బహుమతులు:**

1వ బహుమతి : ₹55,555 + షీల్డ్

2వ బహుమతి : ₹33,333 + షీల్డ్

3వ బహుమతి : ₹22,222 + షీల్డ్

4వ బహుమతి : ₹11,111 + షీల్డ్

ప్రేక్షకుల హర్షధ్వనుల మధ్య ఆటలు ప్రారంభమయ్యాయి. స్థానిక జట్లు తమ ప్రతిభను చూపేందుకు మైదానంలో తలపడుతున్నాయి.

ఈ ప్రారంభ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చిడెం ఎస్సై కొప్పుల తిరుపతి రావు, సీఎస్సై తిరుపతి రెడ్డి,మోహసరావు, పీర్ల కృష్ణబాబు, బాలసానీ ఆశ్వపతి, గొంది హనుమంతు , నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# ఛలో భద్రాచలం చేయండి సభను జయప్రదం

- **ఈనెల 28న భద్రాచలంలో ధర్మ యుద్ధ బహిరంగ సభ**
- **పోస్టర్ల ను విడుదల చేసిన చర్ల జేఏసీ.**

**చర్ల, సెప్టెంబర్ 22( డిడి 9 వార్త)**



చర్ల మండల కేంద్రం లో సోయం రాజారావు ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో చర్ల జేఏసీ ముఖ్య నాయకులు ఈనెల 28 న భద్రాచలంలో జరిగే ధర్మ యుద్ధ బహిరంగ సభ పోస్టర్లను విడుదల చేసారు. ఏజెన్సీ ప్రాంతాలలో మూడు దశాబ్దాలుగా ఆదివాసీలకు ఉద్యోగ ఉపాధి, రాజకీయ రిజర్వేషన్ల లో తీవ్రమైన నష్టం జరుగుతుందని జేఏసీ ఆందోళన వ్యక్తపరిచింది. చర్ల మండలంలో గల 26 పంచాయతీల నుండి ఆదివాసీలు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున బహిరంగ సభకు హాజరుకావాలని, ఆదివాసి అస్తిత్వం కోసం తాడో పేడో తేల్చుకోవాలని, ముఖ్యంగా ఆదివాసి నిరుద్యోగ యువత ఈ భాధ్యతను స్వయంగా వారే వారి భుజాల పై వేసుకోని ఈ బహిరంగ సభ ను జయప్రదం చేయాలనీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు పాయం సత్యనారాయణ, పున్నం రామకృష్ణ,వాసం ముసలయ్య, తాటి రామకృష్ణ,ఇర్పా ప్రకాష్, శ్యామల రామారావు, పూనెం వరప్రసాద్, గొంది లీల ప్రసాద్, బీరబోయిన శేఖర్, ఇర్పరాజు, తుర్రం రాజు, కోరం సూరిబాబు, కంగాల అభిరామ్, బీరబోయిన శంకర్ లు పాల్గొన్నారు.

## భద్రాచలంలో లలితా పరమేశ్వరి అమ్మవారి దసరా మహోత్సవాలు వైభవంగా ప్రారంభం

- **బాల త్రిపురసుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**
- **ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ బి.శివ నాయక్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.**

**భద్రాచలం, సెప్టెంబర్ 22 (డీడీ9 వార్త):**



భద్రాచలం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలు సోమవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. మహోత్సవాల తొలి రోజు అమ్మవారిని బాల త్రిపురసుందరి అలంకారంలో దివ్యదర్శనమిచ్చారు.ఉదయం సుప్రభాత సేవలతో ప్రారంభమైన ఉత్సవాల్లో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, స్నపన తిరుమంజనం, సహస్రనామార్చనలు నిర్వహించారు. అనంతరం ఘనంగా మహా మంగళహారతి చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి "అమ్మవారి నామస్మరణ" చేస్తూ పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, పిల్లలు అలంకార దుస్తుల్లో హాజరు కావడంతో ఆలయ వాతావరణం మరింత ఆధ్యాత్మికంగా మారింది.సాయంత్రం హరిదాసుల కీర్తనలు, భజనలు, సత్సంగాలు నిర్వహించగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ దీపాలంకరణతో ఆలయ ప్రాంగణాన్ని అలంకరించింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా భద్రాచలం ఫస్ట్ క్లాస్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ బి.శివ నాయక్ హాజరై అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.నవరాత్రి ఉత్సవాలు రాబోయే రోజుల్లో శ్రీ గాయత్రి దేవి, అన్నపూర్ణ దేవి, రాజరాజేశ్వరి దేవి, మహాలక్ష్మి, కామాక్షి, మహాగౌరి సరస్వతి, దుర్గా, మహిషాసురమర్దిని, లలితా పరమేశ్వరి తల్లుల అలంకారాలలో మహాజనులకు దర్శనమివ్వనున్నాయి.ఈ ఉత్సవ ఏర్పాట్లలో ఆలయ అధ్యక్షులు ఎం.ఎస్.ఎన్.రాజు, కార్యదర్శి భోగాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కరరావు, కొడాలి శ్రీనివాస్ సన్, బెల్లంకొండ పుష్పగిరి, బందారు రాము, కొడాలి చంటి, నాగేశ్వరరావు, లక్ష్మణరావు, దుర్గాప్రసాద్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరను ప్రపంచ పటంలో నిలబెట్టే

# దిశగా అడుగులు

- మేడారం జాతరను ప్రపంచ పటంలో నిలబెట్టే దిశగా అడుగులు
- నేడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- మొదటిసారి క్షేత్రస్థాయిలో జాతర ఏర్పాట్లపై సమీక్షకు సిద్ధమైన సీఎం
- ఆదివాసీ సంప్రదాయాలకు భంగం కలగకుండా అభివృద్ధి పనుల అమలు
- భక్తుల రద్దీకి తగినట్టుగా వసతి, సదుపాయాల కల్పనపై దృష్టి
- ప్రసిద్ధ స్తపతి ఈమని శివనాగిరెడ్డి సేవల వినియోగం
- పార్టీలకు అతీతంగా సీఎం పర్యటన విజయవంతం చేయాలని సీతక్క పిలుపు



ములుగు, సెప్టెంబర్ 16 (డిడి9 వార్త): ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం జాతరను మరింత ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని ఆమె స్పష్టం చేశారు. సీతక్క మాట్లాడుతూ - ఇప్పటి వరకు మేడారం జాతరలకు ప్రభుత్వాలు తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితమయ్యాయని, జాతర నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించడానికి రేపు మంగళవారం మేడారంకు వస్తున్నారని తెలిపారు. జాతర పూజారులు, ఆదివాసీ పెద్దలు, గిరిజన ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారని చెప్పారు. ఆదివాసీ సంప్రదాయాలకు భంగం కలగకుండా ప్రతి అభివృద్ధి పనిని పూజారుల సూచనల మేరకే చేపట్టనున్నామని వివరించారు. భక్తుల సౌకర్యార్థం భారీ ఎత్తున స్వాగత తోరణాలు, గద్దెల దరిదాపుల్లో సులభ దర్శన ఏర్పాట్లు, జంపన్న వాగులో స్నానాల సదుపాయం, వసతి గృహాలు వంటి అనేక ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. పురాతన ఆలయాల అభివృద్ధికి ప్రసిద్ధ స్తపతి ఈమని శివనాగిరెడ్డి సేవలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈసారి మేడారం జాతరను ప్రపంచ పటంలో మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టాలని సీఎం సంకల్పించారని సీతక్క పేర్కొన్నారు. కోట్లాది భక్తులు తరలివచ్చే ఈ జాతరకు తగినట్టుగా ప్రభుత్వం అన్ని వసతులను కల్పించనుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి వర్యులు ఎ.రేవంత్ రెడ్డి గారికి స్వాగతం పలకాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.సీఎం రేవంత్ తో పాటు ఇంచార్జ్ మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కొండా సురేఖ,అట్లూరి లక్ష్మణ్,జూపల్లి కృష్ణారావు,పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎంపీలు ,ఎంమ్మెల్యేలు తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు



## ఐకేపీలో కిలాడి లేడీ ఘరానా మోసం

- ఐకేపీలో కిలాడి లేడీ ఘరానా మోసం
- రూ.60 లక్షలతో ఉడాయించెందుకు సిద్ధమైన బుక్ కీపర్
- కన్నీరు మున్నీరవుతున్న డ్వాక్రా మహిళలు
- డబ్బులు రాక రుణాలు ఆగిపోవడంతో బుక్కీపర్‌పై విరుచుకుపడిన బాధితులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు – సెప్టెంబర్ 22 (డిడి9 వార్త):**

డ్వాక్రా సంఘాల మహిళల కష్టార్జితాన్ని కాపాడి వెలుగులు నింపాల్సిన బుక్ కీపర్ ఒకరు, వారికే చీకట్లు అలుముకునేలా ఘరానా మోసం చేసి కన్నీరు మున్నీరయ్యే పరిస్థితి తీసుకొచ్చారు. సారపాకలోని డ్వాక్రా సంఘ మహిళలను లక్ష్యంగా చేసుకున్న ఆ కిలాడి లేడీ దాదాపు రూ. 60 లక్షలు స్వాహా చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సారపాకలోని ప్రగతి స్కూల్ ఎదురుగా నివాసం ఉంటున్న ఆ మహిళ, డ్వాక్రా సంఘాలకు బుక్ కీపర్‌గా పనిచేస్తూ ప్రతి నెలా సభ్యుల నుండి డబ్బులు వసూలు చేసేది. అయితే, ఆ మొత్తాలను గ్రూపు ఖాతాలో జమ చేయకుండా తన స్వంత అవసరాలకు వాడేసిందని వెలుగులోకి వచ్చింది. ఇక రుణాలు అందకపోవడంతో అనుమానం పెంచుకున్న మహిళలు బుక్ కీపర్ వసంతను నిలదీయగా, ఆమె నిర్లక్ష్యంగా “డబ్బులు నేనే వాడుకున్నా” అని అంగీకరించిందట. ఈ సమాధానం విన్న డ్వాక్రా మహిళలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఒకే గ్రూపు నుండి సుమారు రూ. 5.96 లక్షలు వసూలు చేయగా, దాదాపు పది గ్రూపుల నుంచి సుమారు రూ. 60 లక్షల వరకు ఆమెలోనికి పోయిందని సమాచారం. అప్పు తెచ్చి వడ్డీకి కట్టిన డబ్బులు ఇలా మోసపోవడంతో మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “మా కష్టార్జిత సంపాదన మట్టిలో కలిసిపోయింది... ఇక మాకు దిక్కెవరు?” అంటూ బాధితులు కిలాడి లేడీ ఇంటి ముందు రోదించారు. తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని, నిందితురాలిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. డ్వాక్రా మహిళలు ఇప్పటికే బూర్గంపాడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## దసరా సెలవులు పాటించని ప్రైవేట్ పాఠశాలలు

- టీచర్లకు అడ్మిషన్ టార్గెట్ వేధింపులు

మణుగూరు, సెప్టెంబర్ 22 (డిడి 9 వార్త):రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు ప్రకటించినప్పటికీ, మణుగూరు మండలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ తరగతులు కొనసాగిస్తున్నాయి. సామాజిక సేవకులు కర్నేబాబురావు తెలిపారు, పాఠశాల యాజమాన్యాలు టీచర్లకు అడ్మిషన్ల టార్గెట్ విధించి వారిని సెలవులకు దూరం చేస్తూ వేధింపులు చేస్తున్నాయి.

డిగ్రీ, బీఎడ్, డీఎడ్ పూర్తి చేసి, ప్రభుత్వ ఉద్యోగాలు రాక గత్యంతరం లేక ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన దసరా సెలవులు కూడా ఇవ్వనట్లు ఆయన ఆరోపించారు. కొన్నికార్పొరేట్ పాఠశాలల్లో అడ్మిషన్ల టార్గెట్ పూర్తిచేయకపోతే వచ్చే విద్యా సంవత్సరం పని రాకపోవచ్చని వారిని బెదిరిస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయులు ఉదయం నుంచి రాత్రి వరకు అడ్మిషన్ కోసం రోడ్లపై తిరిగి, కుటుంబ పోషణ కోసం తిరుగుతున్నారని, జీతం సరిపోయేలా పని చేయిస్తూ, ఏడాదికి పదినెలల జీతమే చెల్లిస్తున్నారని, అయితే 12 నెలలు పని చేయించారని కర్నేబాబురావు చెప్పారు.

వీటికి సంబంధించి మండల విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులకు దసరా సెలవులు ఇవ్వాలని, లేకపోతే వీరు జిల్లా కలెక్టర్, విద్యాశాఖ మంత్రికి, కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



## పిడుగుపడి వ్యక్తి మృతి

- మరొకరికి గాయాలు

**డి డి 9 వార్త: కన్నాయిగూడెం/ ఏటూర్ నాగారం:**

ఏటూరు నాగారం మండలంలో గల చల్పాక గ్రామంలో సోమవారం రోజున ఈదురుగాలితో కూడిన భారీ వర్షం కురవడంతో పిడుగు పడి మృతి చెందిన ఘటన చల్పాక గ్రామంలో నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం చల్పక గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి వ్యవసాయ పనులకు వెళ్లాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం హఠాత్తుగా పిడుగు పడి కృష్ణ మృతి చెందడం జరిగింది. ఈ ఘటనలో పూనం చిట్టి బాబు తో పాటు మరో వ్యక్తికి గాయాలైనట్టు సమాచారం.



## శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవములు

**చర్ల సెప్టెంబర్ 22 (డిడి 9 వార్త)**

చర్ల లోని చిన్న ఇంద్రకీలాద్రి గా పిలవబడే శ్రీ కనకదుర్గ దేవస్థానంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవములు తొలి రోజు ఘనంగా నిర్వహించారు. తొలి రోజు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో దర్శనమిచ్చారు. శ్రీ విజయ కనకదుర్గ ఆలయ ప్రాంగణంలో దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకొని ఈరోజు ఉదయం ఏడు గంటలకు అమ్మవారికి నదీ జలాలను తీసుకొచ్చి పంచామృతాలతో, మేళతాళాలతో అభిషేకించి అమ్మవారి ఉత్సవ మూర్తిని మహామండపంలో ప్రతిష్టించి మంగళప్రద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



